# మరపురాని మహానేత వైయస్సార్

## -రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ
## -మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 2




దివంగత ముఖ్యమంత్రి మరుపురాని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా సింహాద్రిపురం మండల కేంద్రంలో బస్ స్టాండ్ ఆవరణలో మరియు గురిజల సర్కిల్ వైఎస్ఆర్ మెమోరియల్ పార్క్ వైఎస్ఆర్ కుమారంపల్లె కాలనీలోని దివంగత నేత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారి విగ్రహాలకు వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , ప్రజల సమక్షంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ వెన్నపూస రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించి ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు , బ్రెడ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి రామ మోహన్ రెడ్డి , బి ఎన్ బ్రహ్మానంద రెడ్డి , ప్రసాద్ రెడ్డి , ఎంపీటీసీ జాఫర్ , కరుణాకర్ రెడ్డి , కృష్ణ రెడ్డి , మధు రెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి, సురేష్ , అఖిల్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , రమణ రెడ్డి ,కర్ణ రమణ రెడ్డి , శివ ప్రసాద్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , కుమార్ మరియు మైనారిటీ నాయకులు నజీర్ , షబ్బీర్ ,హాజీవలి , ముజుబుర్ , గౌస్ ,ముల్లా బిలాల్ ,షరీఫ్ , సోహైల్ , అబ్దుల్ , ఎస్సి నాయకులు , జుఞ సర్పంచ్ రామ్మోహన్ , ప్రసాద్ , గంగాధర్ , గోపి , శివ , నాగార్జున , మహేష్ , రామంజులు , ఓబులేసు , వినోద్. ,రామకృష్ణ , భవాని మరియు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొనడం జరిగింది



# సమస్త ఆశ్రమం నిర్వహించడం గొప్ప విశేషం

## -ఆశ్రమం ప్రారంభించిన వైఎస్ మనోహర్ రెడ్డి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త సెప్టెంబర్ 2

పులివెందుల పట్టణంలోని ప్రభుత్వఆసుపత్రి సమీపంలో నూతనముగా ఏర్పాటుచేసిన సమస్త ఆశ్రమం నిర్వాహకులు అనిల్ పిలుపుమేరకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కడియాల లక్ష్మీనారాయణ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్త ఆశ్రమం నిర్వహించడం గొప్ప విశేషమే అన్నారు. ఈ ఆశ్రమంలో దాదాపు 12 మంది వృద్ధులు, వికలాంగులు, అందులు ఉన్నారని వారు తెలిపారు. అనంతరం నిర్వాహకులు అనిల్ మాట్లాడుతూ ఎవరైనా దాతలు సహరించి సహాయ సహకారాలు ఆశ్రమానికి అందించాలన్నారు. సహకరించే దాతలు 6305745365 నెంబర్కు ఫోన్ చేయాలన్నారు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, ఇతర కార్యక్రమాలు జరుపుకునే వారు ఈ నెంబర్ను సహకరించాలన్నారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేవారు .ఈ ఆశ్రమంలో నిర్వహించాలన్నారుఈ కార్యక్రమంలో ఆశ్రమ నివాసులు తదితరులు పాల్గొన్నారు.



# అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం


పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పులివెందులలోని స్థానిక అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్టేట్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కొంగనపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంధులకు అన్నదానం మరియు పండ్లు పంపిణి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వై. ఎస్ మనోహర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు రాష్ట్ర బీసీ సంఘ ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్ , మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ అన్న పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ అన్న పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మున్సిపల్ అధ్యక్షుడు కొంగనపల్లి రవికుమార్, కొంగనపల్లి మురళి, మున్సిపల్ మాజీ కో -ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి,తొట్టంశెట్టి హరి రాయల్ , దూదేకుల సంఘం అధ్యక్షుడు ఓత్తూరు రసూల్,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోట్లూరు సుదర్శన్,జిల్లా చేనేత కార్యదర్శి ఈశ్వరయ్య,శివ రాయల్, శీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



# రాజన్నను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం

## - ప్రాణదాతలకు ప్రశంసాపత్రాలను అందించిన వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2

దివంగత నేత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతిని పురస్కరించుకొని రక్తదానంతో ప్రాణదాతలుగా మారిన దాతలకు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజు, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ లు వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం,రాయలసీమ ముద్దుబిడ్డ జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతిని పురస్కరించుకొని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో 223 మంది రక్త దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ ఇంచార్జ్




మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారని ప్రజా శ్రేయస్సు కోసం వైయస్సార్ అభిమానులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ప్రశంసనీయమని ఇదే రాజన్నకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసి వారి సేవలను ప్రశంసిస్తూ సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,, మైనార్టీ నేత ఓ రసూల్, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్ కో ఆప్షన్ చంద్రమౌళి, మరియు ఇతర వైసిపి నాయకులు రక్తదాన దాతలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదానం

వేమల కదిలించే వార్త సెప్టెంబర్ 2



ప్రతి ఒక్కరు సేవ స్ఫూర్తితో రక్తదానం చేద్దాం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుదాం అని వేమల మండల వైసిపి నాయకులు పేర్కొంటూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మెగా రక్తదానాన్ని చేపట్టారు. మంగళవారంమహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో పులివెందుల మెగా రక్తదాన శిబిరంలో వేముల మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, యువత మరియు అభిమానులు రక్తదానం చేశారు.లిరక్తదానం ద్వారా ప్రాణదానం చేస్తూ మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో వేముల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ అమ్మ ఒకసారి ఇటు చూడండి

## -దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో డ్రైనేజ్ మ్యాన్ హోల్ నుండి మురుగునీరు బయటకు ప్రవహించి దుర్వాసనతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నాము కమిషనర్ అమ్మ ఇటువైపు ఒకసారి చూడండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మున్సిపల్ అధికారులకు తెలియజేస్తూ,రెండవ వార్డు వాసవి కాలనీ నుంచి చిన్న కొండారెడ్డి కాలనీకి పోవు దారిలో డ్రైనేజ్ హోల్ నుండి డ్రైనేజ్ వాటర్ వస్తు చుట్టుపక్కల ఇళ్ల వారికి విపరీతమైన దుర్వాసన వస్తుందని, ఆ ప్రాంతవాసులు అనారోగ్య పాలు కాకుండా త్వరితగతిన మున్సిపాలిటీ వారు ఈ సమస్యను త్వరగా పరిష్కరించవలసిందిగా ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.


# మరమ్మత్తులకు నోచుకుంటున్న వీధి దీపాలు


పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలలో వీధి దీపాల సమస్య నెలకొన్న నేపథ్యంలో మరమ్మత్తులు చేపించి నూతన విద్యుత్ లైట్లను అమర్చడం జరుగుతుందని పులివెందుల పౌరపాలక కమిషనర్ తనుజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందుల మున్సిపల్ కార్యాలయానికి నూతన కొత్త వీధిలైట్లు రావడం జరిగిందని,. ఈ వీధిలైట్లును ప్రతి సచివాలయముకు పంపిణీ చేయడం జరిగినది. ఎక్కడైతే వీధిలైట్లు సమస్య ఎక్కువగా ఉన్న చోట వీధిలైట్లను బిగించడం జరిగినది. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో స్వయంగా కమిషనర్ తనుజ, వీధిలైట్లను అమర్చు ప్రాంతాల్లో తనిఖీ చేశారు. . మరియు పత్రికా విలేకరులకు మీ ద్వారా ప్రజలకు ఎక్కడైనా వీధిలైట్ల సమస్య ఉంటే వారు ఆ సచివాలయం పరిధిలోని సచివాలయంలోకి వెళ్లి వార్డ్ ఆమెనిటి సెక్రటరీ /వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ కి తెలియజేసిన యెడల ఈ వీధిలైట్లను బిగించడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి





సింహాద్రిపురం కదిలించే వార్త సెప్టెంబర్ 2

సింహాద్రి పురం లో మండలంలో కొలువై ఉన్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం లో ఈనెల 4 న శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ ఈనెల 4 వ తేదీన ఉదయం 5 గం స్వామి వారికి పంచామృత అభిషేకం ఉ 7 గం విశేషా అలంకరణ విశేష పూజలు జరగ నున్నాయన్నారు. అనంతరం ఉదయం 8.30 గం శ్రీ రుక్మి శ్రీకృష్ణ పరమాత్మల కల్యాణోత్సవం అంగరంగ వైబోవాంగా జరప నున్నారు.11గం మేడా సునీత టిచర్ ఆద్వర్యం లో చిన్నారులచే భగవద్గీత శ్లోకాల పఠనం ఉంటుందన్నారు.మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీ రుక్మిణి సత్యభామ. సమేత శ్రీ వేణు గోపాల స్వామి వారినిప్రత్యేకంగా అలంకరించిన ఏడు గుర్రాల రథం లో గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. ప్రఖ్యాతకళాకారుల బృందం చే కోలాట ప్రదర్శనం పులివెందుల చిన్న మునయ్య వారి చే చక్క భజన కార్యక్రమం జరగ నున్నదన్నారు. రాత్రి నంద్యాల శ్రీ ఆంజనేయ స్వామి భక్త బృందం చే అఖండ నామభజన ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.

# శ్రీ నందీశ్వర ఆలయంలో ప్రముఖుల సందడి


## - స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ మధుసూదన్ తదితరులు

వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త):



శ్రీ నందీశ్వర ఆలయంలో బుధవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఎమ్మెల్సీ మధుసూదన్, కర్నూలు జిల్లా ఎక్స్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ పామిడి వీర, రాష్ట్ర ప్రచార కమిటీ జనరల్ సెక్రెటరీ వీర ప్రతాపరెడ్డి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం ప్రముఖులను శేషవస్త్రాలు, దుశ్శాలువా లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఆలయ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి ప్రముఖుల కు ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొని ప్రముఖులకు ఆత్మీయ స్వాగతం పలికారు.

# కోట్లాది ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయి



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2 కోట్లాది మంది ప్రజల గుండెల్లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి ఉంటారని వైఎస్ఆర్సిపి నాయకులు పద్మనాభరెడ్డి, 26వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న కొనియాడారు. మంగళవారం2 తేదీ దివంగత నేత డా. వై యస్ రాజ శేకర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్బంగా పులివెందుల మునిసిపాలిటీ పరిధి లో నిర్వహించిన రక్త దాన శిబిరం లో నగరి గుట్ట 26వార్డ్ వై యస్ ఆర్ సి పి నాయకులు వై. పద్మ నాభ రెడ్డి, స్వచ్చాందంగా పాల్గొని రక్త దానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా మునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి దుషవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మనాభ రెడ్డి లక్ష్మీప్రసన్నలు మాట్లాడుతూప్రజల గుండెల్లో ఎన్నటికీ అస్తమించిని సూర్యుడు, పేదలకు, ఆరోగ్య శ్రీ ద్వారా పేదవాడికి సంజీవని అయ్యావు, ఫీజు రీ మెంబర్స్ టు ద్వారా పేద విద్యార్థికి కల్ప వృక్షం అయ్యావు, 108, ద్వారా క్షేత్ర గాత్రులకు,ప్రమాదానికి గురైన సమయానికి చెయ్యి అందించావు, నీటి ప్రాజెక్టు లు రూపకల్పన చేసి రైతులకు అపర భగీరథ అయ్యావు, ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుకు చేయూతనిచ్చావు, పేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చి పేదవాడికి నీడనిచ్చావు, నీవు మా నుంచి దూరమై 17 ఏండ్లు గడుస్తున్న నిండైన నీ రూపం సొగసైన ఆ పంచ కట్టు, కల్మషం, లేని ఆ నవ్వు ఆప్యాయంగా పిలిచే ఆ పలుకు నువ్వు అందించిన సంక్షేమము మేము ఎప్పటికీ మరుమరువలేము అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మాజీ కౌన్సిలర్ సీకే లక్ష్మీ భార్గవి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించండి





కదిలించే వార్త, ధర్మవరం, సెప్టెంబర్ 2:

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ధర్మవరం పట్టణంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీ పవన్ కళ్యాణ్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి, ఆయనను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.పవన్ కళ్యాణ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.జనసేన పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యతతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు పిలుపునిచ్చారు .అదేవిధంగా పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్‌పై ప్రసారమైన లైవ్ కార్యక్రమాన్ని చిలకం మధుసూదన్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి వీక్షించారు.అదేవిధంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలకు అన్నదానం నిర్వహించారు.

# మరపురాని మహానేతకు నీరాజనాలు

**- బ్రహ్మంగారిమఠంలో ఘనంగా వైయస్ఆర్ 17వ వర్ధంతి వేడుకలు**





బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 02

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, కడప జిల్లా ఆర్టిఐ వింగ్ సెక్రెటరీ బిఎస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్ఆర్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... పేదల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేసిన మనసున్న మహారాజు వైయస్ఆర్ అని, ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అనంతరం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ప్రజలకు, భక్తులకు అల్పాహారం పంపిణీ చేసి వైఎస్ఆర్ ఆశయాలను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యత్తపు సుబ్బారెడ్డి, ఎల్లటూరి శివారెడ్డి, మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రహ్మణ్యం, మైదుకూరు నియోజకవర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు బండి సుబ్బరాజా, జోగయ్య నాగిశెట్టిపల్లె మాజీ సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి, బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాజుల రామయ్య, మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ నేలటూరు సుబ్బారెడ్డి, సోమయ్య, వైస్ ప్రెసిడెంట్ రాజా నాయుడు, మన్యం శంకర్ రెడ్డి, లక్ష్మీదేవి, పెద్దిరెడ్డి, బసాపురం వీర, మెకానిక్ షాప్ ఓబులరెడ్డి, తిప్పిన నాగార్జున తదితర నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మహానేతకు నివాళులర్పించారు.

# కొత్త గురుకులం.. కొండంత నిరాశ!

**-తోట్లపల్లి గురుకులంలో మౌలిక వసతులు కరవై అల్లాడుతున్న విద్యార్థులు**

**-పాత భవనాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఏఐవైఎఫ్ డిమాండ్**



బ్రహ్మంగారుమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 2 బ్రహ్మంగారుమఠం మండల కేంద్రంలోని పాత అంబేద్కర్ గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించడంలో జిల్లా అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గుడిమె సురేష్ ఆరోపించారు. పాత గురుకులాన్ని పునరుద్ధరించాలని కోరుతూ అధికారులకు నివేదిక పంపి నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాత గురుకుల పాఠశాలను యథావిధిగా కొనసాగించకపోవడం వల్లే తోట్లపల్లి మహా గురుకులంలో ప్రధాన సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాత గురుకుల విద్యార్థులందరినీ తోట్లపల్లిలోని ఒకే ప్రాంగణంలో కేంద్రీకరించడం వల్ల అక్కడ విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని పేర్కొన్నారు. దీనివల్ల తరగతి గదులు, వసతి గృహాలు, తాగునీరు, మరుగుదొడ్లు, భోజనం మరియు ఇతర మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడి విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాత అంబేద్కర్ గురుకుల పాఠశాల భవనం, వసతులు, విద్యార్థుల అవసరాలపై ఇప్పటికే సంబంధిత అధికారులకు పూర్తి నివేదిక పంపినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాత గురుకుల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాల్సిన ప్రభుత్వమే ఉన్న వసతులను సద్వినియోగం చేసుకోకపోవడం సరికాదన్నారు. పాత అంబేద్కర్ గురుకుల పాఠశాలను తక్షణమే పునరుద్ధరించి యథావిధిగా ప్రారంభించాలని, తద్వారా తోట్లపల్లి గురుకులంలోని విద్యార్థులపై ఉన్న ఒత్తిడిని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ సమస్యపై అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకుని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గుడిమె సురేష్ హెచ్చరించారు.

# ఆరుగురు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు నియామక పత్రాలు

**- జిల్లా కమిటీ ద్వారా ఎంపిక.. ఎస్ఎంసీ చైర్మన్ల చేతుల మీదుగా అందజేత**



వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలో జిల్లా కమిటీ ద్వారా ఎంపికైన ఆరుగురు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు బుధవారం ఆయా పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్ల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.జడ్పీహెచ్ఎస్ పాములూరు పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్)గా రమణమ్మ, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్)గా ఎస్.ఎన్. జ్యోతి ఎంపికయ్యారు. శ్రీరామ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్లుగా అంజలి, వాసంతి, మెయిన్ స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా సమ్రీన్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కమిటీ ద్వారా ఎంపికైన నూతన అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఎంపికైన ఆరుగురికి ఆయన అభినందనలు తెలిపారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం.. నిలిచిపోయిన మురుగునీరు!

**- 8 నెలలుగా పూడికతీత పనులు లేవు.. స్థానికులే కాలువలు శుభ్రం చేసుకునే దుస్థితి**





వేంపల్లె సెప్టెంబరు 2 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీరామ్‌నగర్ పిల్లస్వామి వీధిలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. ఎనిమిది నెలలుగా మురుగుకాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పంచాయతీ సిబ్బంది పట్టి ంచు కోక పోవడంతో పలువురు స్థాని కులే స్వచ్ఛందంగా కాలువలను శుభ్రం చేసుకుంటున్నారని ఆ ప్రాంతవాసులు తెలిపారు. మురుగు నిల్వల కారణంగా దోమలు విపరీతంగా పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలువల్లో పూడి కతీత పనులు చేపట్టి డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని శ్రీరామ్‌నగర్ వాసులు కోరుతున్నారు.

## పోలవరం ఎడమ కాలువ ప్రారంభోత్సవం హర్షణీయం

## పోలవరం కాంగ్రెస్ పార్టీ మానసపుత్రిక: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త): ఉత్తరాంధ్రకు సాగునీరు, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీటిని అందించే పోలవరం ఎడమ కాలువను ముఖ్యమంత్రి ప్రారంభించడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు.బుధవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ప్రకృతి ప్రసాదించిన వరమని, ఇది కాంగ్రెస్ పార్టీ మానసపుత్రిక అని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు, విశాఖకు పారిశ్రామిక నీటితో పాటు 960 మెగావాట్ల జలవిద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు.2004--2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ.5,136 కోట్లు ఖర్చు చేసి, ప్రాజెక్టులో 32 శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఎడమ కాలువకు సంబంధించి 40 శాతం పనులు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని, పుష్కర ఎత్తిపోతల పథకం కూడా 2008లో పూర్తయిందని తెలిపారు.టీడీపీ, వైసీపీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వాల హయాంలోనూ పోలవరం ఎడమ కాలువ పనులు వివిధ దశల్లో కొనసాగాయని తులసిరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాల ద్వారా నీటిని కాలువలోకి పంపుతున్నారని, పోలవరం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా గోదావరి జలాలు కుడి, ఎడమ కాలువల్లో ప్రవహించినప్పుడే ప్రాజెక్టు పూర్తయినట్లు భావించాల్సి ఉంటుందని అన్నారు.పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మించి గ్రావిటీ ద్వారా ఎడమ కాలువకు నీరు అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డాక్టర్ తులసిరెడ్డి కోరారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**-సంక్షేమ పథకాల రూపశిల్పి వైఎస్ఆర్**

**-పేదల సంక్షేమానికి పెద్దపీట.. ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా వైఎస్ఆర్**



వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను వేంపల్లె పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.బుధవారం వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సేవలను స్మరించుకుంటూ ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు .వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని నాయకులు పేర్కొన్నారు. పేదల సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేసిన వైఎస్ఆర్ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని కొనియాడారు.పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నేతగా వైఎస్ఆర్ చరిత్రలో నిలిచిపోయారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం వైఎస్ఆర్ చూపిన మార్గంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ కల్లూరు చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, వైసీపీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటిక చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు చల్లా బాలాజీ, మైనార్టీ కన్వీనర్ షేక్షావలి, ఎస్సీ సెల్ కన్వీనర్, మండల కార్యదర్శి కమతం రాజా, ఎంపీటీసీ సభ్యులు మణిగోపాల్ రెడ్డి, కొండయ్య, రాజ్ కుమార్, హబిబుల్లా తదితరులతో పాటు నాయకులు రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రావణ్, బికారి, అంజీ, షామీర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరాంపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఘన ఏర్పాట్లు

**- రెండు రోజుల పాటు ఆధ్యాత్మిక సందడి.. ఉట్టికొట్టడం, కోలాటం, తాళాల భజన.. శ్రీకృష్ణ--రుక్మిణి కల్యాణం**

భక్తులకు నిరంతర అన్నప్రసాద


వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త): వేంపల్లె నుంచి గండి క్షేత్రానికి వెళ్లే మార్గంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో వెలసిన శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరిగే ఈ వేడుకల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.సెప్టెంబర్ 4న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం కన్నులపండువగా ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించనున్నారు.సాయంత్రం 5 గంటలకు కోలాటం కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభం కానుంది. అలాగే తాళాల భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తుల కోసం ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.సెప్టెంబర్ 5న శ్రావణమాసం నాలుగో శనివారం, గోకులాష్టమి సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం శ్రీకృష్ణ--రుక్మిణి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా కోలాటం, తాళాల భజన వంటి కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తి సందడితో కళకళలాడనుంది. అలాగే భక్తుల కోసం ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతర అన్నప్రసాద వితరణ చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.రెండు రోజుల పాటు జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భక్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవం మేళవింపుగా జరగనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు.. బైక్ ర్యాలీతో జనసేన శ్రేణుల సందడి**

**-ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ**





వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త):

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వేంపల్లి పట్టణంలో జనసేన పార్టీ కడప పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ "పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలతో సందడి చేశారు. అనంతరం వేంపల్లి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ యువజన విభాగాన్ని ఆవిష్కరించి, దాని ఉద్దేశాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ఆన్‌లైన్‌లో పార్టీ శ్రేణులకు పవన్ కళ్యాణ్ వివరించారని తెలిపారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడంతో పాటు వారి శక్తి, సామర్థ్యాలను సద్వినియోగం చేసేందుకు యువజన విభాగం కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగ మల్లిఖార్జున, శ్రీను, హరినాథ్, చెన్నకృష్ణారెడ్డి, గణేష్, వెంకటేష్, దేవరాజు, రమేష్, లోకేష్, కిరణ్, మురళి, శివ, రామాంజీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని కలిసిన గ్రూప్ ఆఫ్ టెంపుల్ మాజీ చైర్మన్ సుధీకర్ రెడ్డి


పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా పులివెందులకు చేరుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయం నందు నాయకులు మరియు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం, ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు వాటిలో భాగంగానే పులివెందుల శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానాల మాజీ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మర్యాదపూర్వక పెట్టి నిర్వహించి వివిధ ప్రాధాన్య అంశాలను చర్చించారు అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలను అందిపుచ్చుకుని నాయకులను మరియు కార్యకర్తలను సమన్వయపరచుకొని అధికారపక్ష నేతల ఒత్తిడిలకు భయపడకుండా ముందుకెళ్లాలని నాయకులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు పులివెందుల పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.



# అనాథ వృద్ధాశ్రమంలో పవన్ జన్మదిన వేడుకలు

**-వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేసిన జనసేన నేత పోతిరెడ్డి చలపతి**





వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త):రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వేంపల్లెలోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అనాథ వృద్ధాశ్రమంలో జనసేన నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేసి, వారితో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జనసేన నేత పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ సూచించిన 'మానవ సేవే మాధవ సేవ' స్ఫూర్తితో అనాథ వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, అనాథలు, వృద్ధుల సంక్షేమంపై పవన్ కళ్యాణ్‌కు ఉన్న చిత్తశుద్ధిని వారికి వివరించినట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సింగంశెట్టి సూర్యనారాయణ, గుర్రప్ప, మారుతి, ప్రసాద్‌బాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లించాకే పైప్‌లైన్ నిర్మాణం చేపట్టాలి

**-రైతులకు ముందస్తు సమాచారం లేకుండా పనులు చేపట్టడం దారుణం**

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి**

చక్రాయపేట సెప్టెంబర్ 2 (కదిలించే వార్త):

రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చక్రాయపేట మండలం నేర్సుపల్లి గ్రామంలోని కొండప్పగారిపల్లె నుంచి నేర్సుపల్లి క్రాస్ వరకు ఆర్‌వీఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థ చేపడుతున్న గండికోట--కుప్పం పైప్‌లైన్ నిర్మాణ పనులను బీజేపీ నాయకులు, రైతులతో కలిసి అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ముందస్తు నోటీసులు, సమాచారం ఇవ్వకుండా, పంట పొలాలు, మామిడి, నిమ్మ చెట్లు, బోర్లు, పంపులకు నష్టపరిహారం చెల్లించకుండానే పైప్‌లైన్ పనులు చేపట్టడం దారుణమన్నారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పంట నష్టం, ఆస్తి నష్టానికి న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల్లో ఉన్న చక్రాయపేట మండల రైతులకు నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కలేటి వాగు ప్రాజెక్టు కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసి మండలంలోని చెరువులు, కుంటలకు సాగు, తాగునీరు అందించాలని కోరారు. అనంతరం మండల తహసీల్దార్‌ను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు దశరథ రాయలు, ఓబీసీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రవికుమార్ యాదవ్, బీజేపీ నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, వేమారెడ్డి, ఉమామహేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మౌనికది ఆత్మహత్య కాదు.. హత్యే: తల్లి ఆరోపణ

**- పోస్టుమార్టం నివేదిక ఇవ్వలేదు.. సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్**


కడప సెప్టెంబర్. 2 కదిలించే వార్త

కడప నగరం రాజారెడ్డి వీధికి చెందిన ఆకుల మౌనిక మృతి వెనుక అనుమానాలు ఉన్నాయని, తన కుమార్తెది ఆత్మహత్య కాదని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆమె తల్లి ఆకుల సౌందర్య ఆరోపించారు. బుధవారం కడప ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సుమారు రెండేళ్ల క్రితం శంకరాపురానికి చెందిన ప్రశాంత్ అలియాస్ పోకిరి తన కుమార్తెను ఇంటి నుంచి తీసుకెళ్లాడని తెలిపారు. అనంతరం మౌనిక అనారోగ్యానికి గురై తన వద్దకు వచ్చిన సమయంలో వైద్యం చేయించానని, ఆ తర్వాత తిరిగి ప్రశాంత్ వద్దకు వెళ్లిందని చెప్పారు. అనంతరం శంకరాపురంలోని ఓ ఇంట్లో, ఆపై ప్రశాంత్ అక్క రేణుక ఇంట్లో ఉన్న సమయంలో మౌనిక ఉరి వేసుకుని మృతి చెందినట్లు సమాచారం అందిందన్నారు. మౌనిక మృతికి సంబంధించిన పోస్టుమార్టం నివేదికను ఇప్పటివరకు తమకు ఇవ్వలేదని, దీంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయని సౌందర్య పేర్కొన్నారు. మౌనిక మృతి అనంతరం 11వ రోజు కర్మకాండల సమయంలో ప్రశాంత్ తనపై దాడి చేశారని కూడా ఆమె ఆరోపించారు. ఈ ఘటనపై కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ తగిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తె మృతిపై నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, పోస్టుమార్టం నివేదికను అందించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తానని సౌందర్య తెలిపారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-భక్తిశ్రద్ధలతో పూజలు.. అన్నప్రసాద వితరణ.. ఉట్టి కొట్టే వేడుకలకు ఏర్పాట్లు**



వేంపల్లె సెప్టెంబర్ 2 (కదిలించే వార్త): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వేంపల్లి పట్టణంలోని వడ్డెర వీధిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 4వ తేదీ శుక్రవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో రోజంతా వివిధ ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు దేరంగుల రామాంజనేయులు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు అర్చకుడు దుర్భాక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నారు. మధ్యాహ్నం 1:00 గంటలకు భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 4:30 గంటలకు సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపకుడు దేరంగుల రామాంజనేయులు, భక్తబృందం కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తనకు పాల్పడిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి.

**- ఏఐఎస్ బి రాష్ట్ర అధ్యక్షులు తగిలి రాజేంద్రప్రసాద్**



కడప సెప్టెంబర్ 2 కదిలించే వార్త

వనిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న హిందీ ఉపాధ్యాయుడు ఎస్.ఎం. భాషను విధుల నుంచి తొలగించి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలపై పాఠశాల స్థాయిలో రాజీ ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే విద్యార్థులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజా పాలనలో సుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయం

**-మాల్గోవా కడప అధ్యక్ష, కార్యదర్శులు మర్రిపాటి నాగరాజు, ఆది అనిల్ కుమార్**



కడప, సెప్టెంబర్ 2: కదిలించే వార్త

ప్రజా పాలనలో తనదైన ముద్ర వేసుకుని, నిజాయితీగల అధికారిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన కీర్తిశేషులు ఐఏఎస్ అధికారి సుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయమని మాల్గోవా కడప అధ్యక్ష, కార్యదర్శులు మర్రిపాటి నాగరాజు, ఆది అనిల్ కుమార్ అన్నారు. బుధవారం కడప నగరంలోని సుబ్రహ్మణ్యం సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారిగా పనిచేసిన సమయంలో పేద ప్రజల సంక్షేమం, గిరిజనుల అభివృద్ధి, జోగినీ వ్యవస్థ నిర్మూలనతో పాటు పలు సామాజిక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప అధికారిగా సుబ్రహ్మణ్యం గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ, నిజాయితీపరుడైన అధికారిగా ప్రజల మన్ననలు పొందారని వారు కొనియాడారు. ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లెనిన్ ప్రసాద్, నీలకంఠ ప్రసాద్, గుర్రప్ప, వసంత్, శంకరయ్య, సూర్య ప్రకాష్ రావు, సుదర్శన్, దాము, సుమయోన్ తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మతో కలిసి వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో గౌస్ పీర్



కడప సెప్టెంబర్ 2: కదిలించే వార్త

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మతో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కడప నగర కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం తదితర అంశాలపై షర్మిలమ్మతో చర్చించారు. కడప నగరంలో నిర్వహిస్తున్న "ఇంటింటికి కాంగ్రెస్" 100 రోజుల కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. కడప నగరంలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నామని గౌస్ పీర్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సేవలు మరువలేము

**.......వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి మంచాల శ్యామ్ , కడప సిటీ ప్రధాన కార్యదర్శి హేమంత్**



కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 02

యోగివేమన విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు, దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం కడప జిల్లా ప్రధానకార్యదర్శి మంచాల శ్యామ్ మరియు కడప సిటీ విద్యార్థి విభాగం ప్రధానకార్యదర్శి హేమంత్ ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి వైఎస్ఆర్ చేసిన సేవలను కొనియాడారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి ఎందరికో విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు నగర అధ్యక్షుడు తాతగారి శివ రెడ్డి, విద్యార్థి విభాగం నగర ప్రధాన కార్యదర్శి రవి, విష్ణు,అబ్దుల్,మని, కార్తీక్,శ్రీను రాయల్ , ముకేశ్, యోగి వేమన యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-246



సంకటేషు న ముహ్యేత బుద్ధిమాన్ ధైర్యసంయుతః ।
విపదః శిక్షయంత్యేవ జీవనస్య నవం పథమ్ ॥ తాత్పర్యం.

కష్టాలు వచ్చినప్పుడు బుద్ధిని కోల్పోకుండా ధైర్యంగా నిలబడాలి.సంకట సమయమే మనలోని నిజమైన సామర్థ్యాన్ని బయటకు తీస్తుంది.ప్రతి సమస్యలోనూ ఒక పాఠం దాగి ఉంటుంది.వైఫల్యాలను చూసి నిరుత్సాహ పడకుండా వాటి కారణాలను తెలుసుకోవాలి.

కష్టకాలంలో తీసుకున్న అనుభవం భవిష్యత్తుకు మార్గ దర్శకంగా నిలుస్తుంది.

ధైర్యంతో ఆలోచిస్తే క్లిష్టమైన పరిస్థితులకు కూడా పరిష్కారం కనిపిస్తుంది.విపత్తులు మన ప్రయాణాన్ని ఆపడానికి కాకుండా మనలను మరింత బలంగా తీర్చిదిద్దడానికి వస్తాయి.కష్టాన్ని పాఠంగా, సమస్యను అవకాశంగా మార్చుకున్నవాడే జీవితంలో నిజమైన విజేత.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యం..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి సమష్టిగా కృషి

### -జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,

### -పాక సురేష్



కడప సెప్టెంబర్ 2:కదిలించే వార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.ఈ మేరకు నిన్న పులివెందులలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కడప జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, కడప నగర మాజీ మేయర్ పాక సురేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన విధానం తదితర అంశాలపై జగన్‌మోహన్‌రెడ్డి వారితో చర్చించి పలు సూచనలు చేసినట్లు తెలిపారు.నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించినట్లు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్‌కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంబియు విద్యార్థులకు సువర్ణావకాశం

## గ్లోబల్ కెరీర్ లక్ష్యంగా 'లింక్డ్‌ఇన్'తో చారిత్రాత్మక ఒప్పందం



తిరుపతి రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 2తిరుపతిలో మోహన్ బాబు విశ్వవిద్యాలయం తమ విద్యార్థుల భవిష్యత్తును సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు ఒక అద్భుతమైన అడుగు వేసింది. మారుతున్న ప్రపంచ పోకడ లకు అనుగుణంగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ప్రముఖ గ్లోబల్ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ 'లింక్డ్‌ఇన్'తో చారిత్రాత్మక అవగాహన ఒప్పందాన్ని బుధవారం కుదుర్చుకున్నట్లు వైస్ ఛాన్సలర్. మంచు విష్ణు తెలిపారు. "డిగ్రీకి మించి నేర్చుకోండి - రేపటి భవిష్యత్తును నిర్మించుకోండి" అనే ప్రధాన లక్ష్యంతో రూపుదిద్దుకున్న ఈ భాగస్వామ్యం ద్వారా విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు లింక్డ్‌ఇన్ లర్నింగ్ యొక్క సులభమైన యాక్సెస్ లభించనుంది.ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులు తమ అధికారిక యూనివర్సిటీ ఐడీలతో దాదాపు 25,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ స్థాయి కోర్సులను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా 24/7 ఉచితంగా నేర్చుకునే వెసులుబాటు కలుగుతుంది. ముఖ్యంగా నేటి ఉద్యోగ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, మోడరన్ మార్కెటింగ్, వ్యూహంలో క్రియేటివ్ డిజైన్, లీడర్‌షిప్ వంటి అత్యాధునిక రంగాలలో విద్యార్థులు ప్రత్యేక శిక్షణ పొందవచ్చు. తరగతి గది విద్యకు తోడుగా ఇటువంటి ఆచరణాత్మక నైపుణ్యాలు తోడవ్వడం వల్ల విద్యార్థులు చదువు పూర్తి కాగానే ప్రపంచ స్థాయి పోటీని తట్టుకోగలరని భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు గ్లోబల్ పరిశ్రమల గుర్తింపు పొందిన ప్రత్యేక సర్టిఫికేట్లు అందజేస్తారు. వీటిని విద్యార్థులు తమ లింక్డ్‌ఇన్ ప్రొఫైల్స్‌లో ప్రదర్శించడం ద్వారా ఉద్యోగ అవకాశాలను సులభంగా పెంపొందించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో లింక్డ్‌ఇన్ ఇండియా హయ్యర్ ఎడ్యుకేషన్ హెడ్ సబా కరీమ్, రీజినల్ హెడ్ వంశీ కృష్ణ రెడ్డి, రీజినల్ అకౌంట్ డైరెక్టర్ సాక్షి రహేజాతో పాటు మోహన్ బాబు విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సారథి వివిధ విభాగాల డీన్లు, హెచ్ఓడీలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలల క్షేత్రాలయంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు

### -మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్సి పుల్లారెడ్డి

కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 02

కమలాపురం నగర పంచాయతీబాలుర అనాధ క్షేత్రాలయంలో దివంగత మాజీ సీఎం వైఎస్సార్17 వర్ధంతి వేడుకలను బుధవారం మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఎన్సీ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడున్న బాలురకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో ఆయన కు ఉన్న అనుబంధం గుర్తు చేసుకుని ఆయన చేసిన సేవలు ఎన్నడు ఎప్పటికీ చెరిగిపోనివని ఆయన చేసిన పనులు ఇప్పటికీ రాష్ట్ర ప్రజలు ఆయనను మరువ లేకుండా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర క్షేత్రాలయ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# పవన్ కళ్యాణ్ బర్త్‌డే ధమాకా

### - దేవర మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ




తిరుపతి రూరల్ కదిలించే వార్త సెప్టెంబర్ 2తిరుపతి రూరల్ చంద్రగిరి జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 53వ జన్మదిన వేడుకలు తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారునియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో జనసైనికులు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉదయాన్నే చంద్రగిరి నుంచి ఎగువ రెడ్డివారిపల్లె వరకు దేవర మనోహర్ నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎగువ రెడ్డివారిపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెను దేవర మనోహర్, గ్రామ కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారుమంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ నమూనాను స్ఫూర్తిగా తీసుకుని ప్రత్యేక డిజైన్‌తో జెండా దిమ్మెను ఆకర్షణీయంగా రూపొందించారుఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ "ప్రజలే దేవుళ్లు.. సేవే మార్గం" అనే పవన్ కళ్యాణ్ ఆశయంతో జనసేన పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతోందన్నారు. గత ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించి పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించారని, కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు, యువజన విభాగానికి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి హైవేలోని కిలారీ గార్డెన్స్‌లో నిర్వహించిన పార్టీ యువజన విభాగ సమావేశానికి దేవర మనోహర్ ఆధ్వర్యంలో జనసైనికులు, యువత భారీగా తరలివెళ్లారు.చంద్రగిరి నియోజకవర్గ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించామని జనసేన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, జనసైనికులు, యువజన విభాగం ప్రతినిధులు, తపసీ మురళి రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధన ప్రకారమే మద్యం షాపులు నిర్వహించాలి

### -నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

### -పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు



పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మద్యం షాపుల నిర్వహణ కొనసాగాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మద్యం షాప్ యజమానులను అర్బన్ సీఐ పురుషోత్తం రాజు హెచ్చరించారు. బుధవారం పులివెందుల పట్టణ పరిధిలోని పలు మద్యం దుకాణాలను పర్యవేక్షించి నిర్వహణదారులకు పలు సూచనలు సలహాలను అందించారు. వాటిలో భాగంగానే సమయపాలన పాటించాలని, ప్రభుత్వ ధరలకే మద్యం విక్రయించాలని, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వాహనాలను పార్కింగ్ చేయాలని తెలియజేస్తూ దుకాణాల వద్ద నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించారు. అదేవిధంగా రేపు మద్యం షాపు నిర్వాహకులకు అర్బన్ స్టేషన్లో నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గరుడ సేవ, వినాయక నిమజ్జనాలకు పకడ్బందీ ఏర్పాట్లు

### -డీజేలు, మద్యం సేవించి డ్రైవింగ్ పై కఠిన చర్యలు

### -24/7 పర్యవేక్షణతో వినాయక సాగర్ వద్ద భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు

### -వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పై జిల్లా ఎస్ పి, నగరపాలక సంస్థ కమిషనర్ సమీక్ష

### -నిమజ్జన శోభాయాత్రల్లో భద్రతకు పెద్దపీట తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 2 సెప్టెంబర్

తిరుపతి వినాయక చవితి వేడుకలు, శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఒకే సమయంలో రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పండుగను వైభవంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు ఆదేశించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్ల పై స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణతో కలసి జిల్లా ఎస్పి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శారదా దేవి, డిప్యూటీ కమీషనర్ అమరయ్య, ఏఎస్పీ రవి మనోహరాచారి, తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజినీర్ రవీంద్ర, టిటిడి ఎస్ ఈ ప్రసాద్, డిప్యూటీ ఈఓ భాస్కర్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డిసిపీ దేవి కుమారి, డి ఎం అండ్ హెచ్ ఓ నాయక్, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఫైర్, విద్యుత్, ఫిషరీస్, ఆర్టీసీ, డిఎస్పీ లు, నిమజ్జన కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు ఆర్.సి.మునికృష్ణ, మాంగాటి గోపాల్ రెడ్డి, గుండాల గోపి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాలు, వినాయక చవితి వేడుకలు ఒకే సమయంలో రానున్నందున తిరుపతిలో పండుగలు, నిమజ్జనం మరియు గరుడ సేవ ఉత్సవాలను అత్యంత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు, ఉత్సవ కమిటీలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారుశ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గరుడ సేవ సెప్టెంబర్ 18, 19 తేదీలు దృష్ట్యా తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, వినాయక నిమజ్జనాలను ప్రధానంగా 3వ రోజు లేదా 7వ రోజు తర్వాత పూర్తి చేసుకునేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. వినాయక మండపాల ఏర్పాటు కోసం సింగిల్ విండో పద్ధతి ద్వారా ముందస్తు అనుమతులు పొందాలన్నారు. మండప నిర్వాహకులు రాత్రివేళల్లో రక్షణ, విద్యుత్ దీపాలు, లైటింగ్ మరియు అగ్నిమాపక భద్రత చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా వినాయక సాగర్ వద్ద పటిష్టమైన బారికేడింగ్, 3 నుండి 4 భారీ క్రేన్లు, నిరంతర విద్యుత్/లైటింగ్, 24/7 పర్యవేక్షణ కోసం శిక్షణ పొందిన ఈతగాళ్ళు (స్విమ్మర్లు), మరియు 2 అత్యవసర అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన శోభాయాత్ర సమయంలో డిజేలు ప్రదర్శించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం లేదా అశాంతి సృష్టించడం వంటివి చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. శోభాయాత్రల నిర్వహణపై సమగ్ర మార్గదర్శకాలు ఇచ్చేందుకు సెప్టెంబర్ 12న ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీస్, మునిసిపల్, టిడిడి మరియు విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.తిరుపతి నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ నగరంలో వినాయక చవితి వేడుకలను వైభవంగా, సురక్షితంగా నిర్వహించేందుకు మునిసిపల్ కార్పొరేషన్, పోలీస్, ఋణ, ఇతర శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మునిసిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనాలకు సంబంధించి సెప్టెంబర్ 14, 16, 20 తేదీలకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసి, రద్దీకి తగ్గట్టుగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు పసుపు, కుంకుమ, కంకణాలు, పుస్తక ప్రసాదం, శ్రీవారి ప్రసాదాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు సెప్టెంబర్ 11 నాటికి పూర్తి చేయాలని తెలిపారు. వినాయక సాగర్ వద్ద అన్నమాచార్య కళాబృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, కోలాటాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల నిబంధనలు, భద్రతా ఏర్పాట్లపై నిర్వాహకులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు నిమజ్జన కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ టీటీడీ వారు పుస్తక ప్రసాదాలు, కంకణం వద్ద ఇస్తే అన్ని మండపాల నిర్వాహకులకు ఇస్తామని నిమార్జన కమిటీ వారు తెలిపారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### - జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి




పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 2

పులివెందుల టీడీపీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి , వేంపల్లె టీడీపీ ఇన్‌చార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , మారెడ్డి రామ్‌రెడ్డి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మారెడ్డి లత రెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ రహదారుల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల కల్పన, పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యాల విస్తరణతో పాటు పంచాయతీలను బలోపేతం చేస్తూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు.

**అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూ**

కూటమి ప్రభుత్వం పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న పవన్ కళ్యాణ్ సేవలు అభినందనీయమని అన్నారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భరత్ రెడ్డి, యువరాజ్,ఉమర్ పాల్గొన్నారు..



# కమలాపురం ఘనంగా వైయస్సార్ 17వ వర్ధంతి.

**- నివాళులర్పించిన వైస్సార్ సిపి సమన్వయకర్త నరేన్ రామాంజులరెడ్డి**






కమలాపురం కదిలించే వార్త సెప్టెంబర్ 02

కమలాపురం నగర పంచాయతీ స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వైయస్సార్ సిపి సమన్వయకర్త నరేన్ రామాంజులరెడ్డి నివాళు లర్పించారు అనంతరం కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలుచల్లి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ60 సంవత్సరాల రాజశేఖర్ రెడ్డి జీవితం. చనిపోయి 17 సంవత్సరాలు గడిచిన గుర్తులేని తెలుగు ప్రజలు లేరు తెలుగువారి ఎక్కడున్నా వైయస్సార్ నుస్మరించుకుంటున్నారు. ఆదర్శవంతమైన జీవితం వైయస్సార్ ది. బాల్యం కూడా మేటి విద్యార్థిగా, బాడీ బిల్డర్ గా తర్ఫీదు పొందారుఉన్నత విద్య కోసం వైద్య వృత్తిని ఎంచుకొని రూపాయి డాక్టర్ గా ప్రజలకు సేవలు అందించారు మరింత మెరుగైన సేవ చేయాలన్న తపనతో రాజకీయ రంగ ప్రవేశం చేశారు.రాజకీయంగా ఏ ఎన్నికల్లోనైనా సఫలీకృతుడు.ముఖ్యమంత్రి అయ్యే వరకు ఓటమి చూడని వ్యక్తి దివంగత నేత ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. వైయస్సార్ రాజకీయ ప్రస్థానంలో పాదయాత్ర ఓ మలుపు. ఆ పాదయాత్ర ద్వారా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చిన ఘనత వైయస్సార్ ది. ఐదు సంవత్సరాల ఆరు మాసాల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారు. వాటి ద్వారా ప్రజల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్న వ్యక్తి వైఎస్ఆర్. ఈరోజుటి కూడా తెలుగువారు గుర్తుపెట్టుకుంటున్నారంటే ఆయన చేసిన పరిపాలనే అలాగేపేదల డబ్బుకు ఆరోగ్యానికి ముడి పడకూడదని ఆరోగ్యశ్రీని అమలు చేశాడు.108, 104 లు పెట్టి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జలయజ్ఞం ద్వారా రైతాంగానికి సస్యశ్యామలం చేశాడు.కరెంటు రుణాలు మాఫీ, ఫీజు రీయింబర్స్మెంట్, ముస్లింలకు 4% రిజర్వేషన్ అమలు. వైయస్సార్ జయంతి అయినా, వర్ధంతి అయిన తెలుగు ప్రజలు జరుపుకుంటున్నారంటే ఆయన చేసిన మేలు. వైయస్సార్ పరిపాలన తిరిగి రావాలంటే ఒక్క జగన్ తోనే సాధ్యం అని అన్నారు.రాజశేఖర్ రెడ్డి పరిపాలన, వైయస్ జగన్ పరిపాలన, చంద్రబాబు పరిపాలననూ ప్రజలు గమనిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చేసిన సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేసిన నరేన్ రామాంజులరెడ్డి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలి

**మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం**



పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

పుట్టపర్తి మున్సిపాలిటీలో కొత్తగా నియమితులైన పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.కొత్తగా నియామకమైన పారిశుధ్య కార్మికులకు ఇప్పటివరకు వేతనాలు అందడం లేదని పలువురు కార్మికులు మంగళవారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డినీ కలిసి తమ సమస్యను విన్నవించారు.కార్మికుల సమస్యను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి, మున్సిపల్ కమిషనర్‌తోను ,పుట్టపర్తి స్పెషల్ ఆఫీసర్ ఆర్డీఓ సువర్ణ తో ఫోన్‌లో మాట్లాడారు. కొత్తగా నియమితులైన పారిశుధ్య కార్మికులకు సంబంధించిన వేతనాల సమస్యను పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పారిశుధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని, వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.కార్మికులకు ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి తలుపు తట్టి రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం

**దేశంలోనే 65 లక్షల మందికి అత్యధిక పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్**

**సీఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం -- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధితో సమగ్ర ప్రగతి**













పుట్టపర్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

పేదల ఇంటి తలుపు తట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పెన్షన్‌ను అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు.మంగళవారం పుట్టపర్తి మండలం పెడబల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అక్కడికక్కడే అధికారులకు సూచించారు. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర ఎంతో ఓపిగ్గా విని వారి సమస్యకు అధికారుల ద్వారా పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలోనే సుమారు 65 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు రూ.2693.90 కోట్లు సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవడం గర్వకారణమన్నారు.పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రభుత్వం నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. పెన్షన్ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.పుట్టపర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షులు విజయకుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, సామకోటి ఆదినారాయణ ,టీడీపీ నాయలు నాగరాజు, పుల్లయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఓబులేసు శ్రీరాములు , కూటమి పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డి, మహానంద ,మురళి, రాజేంద్ర ,శ్యామల ,వాణి , మొథీ ప్రభుత్వ అధికారులు డిప్యూటీ ఎంపీడీఓ ఇందిరాబాల ,రాజశేఖర్ ,శంకర్ రెడ్డి ,సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్థులు,టీడీపీ ,బిజెపి,జన సేన నాయకులు పాల్గొన్నారు.

## చిత్రావతి నది పునరుజ్జీవనంపై మూడు శాఖల సమన్వయంతో చిత్రావతి నదిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





పుట్టపర్తి, కదిలించే వార్త,సెప్టెంబర్,02 :శ్రీ సత్యసాయి జిల్లా ప్రజల తాగు, సాగునీటి భద్రతను మెరుగుపరచేందుకు చిత్రావతి నది పునరుజ్జీవన కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్,పుట్టపర్తి ఎమ్మెల్యే, మాజీ మంత్రిలతో కూడిన ఉన్నత స్థాయి బృందం నది గర్భంలో నేరుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించింది.నదిలో ప్రస్తుతం నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో పాటు అనేక ప్రాంతాల్లో ఎండిపోయి ఉన్న తరుణాన్ని అవకాశంగా తీసుకుని, పూడికతీత మరియు పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ పనుల ద్వారా చిత్రావతి నది నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జలాలు సమృద్ధిగా వృద్ధి చెందడమే కాకుండా స్థానిక పర్యావరణ వ్యవస్థ కూడా బలపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సంయుక్త తనిఖీలో నీటిపారుదల శాఖ, ప్రజారోగ్య శాఖ, మరియు పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. నది ప్రక్షాళన పనులను సమర్థవంతంగా వేగవంతం చేసేందుకు మూడు శాఖలకు స్పష్టమైన కార్యాచరణ మరియు బాధ్యతలను అప్పగించారు.నదిలో పూడికతీత పనులు, పూడిక నిల్వల తొలగింపు మరియు నీటి ప్రవాహ మార్గాలను సుగమం చేసే సాంకేతిక బాధ్యతలు. తాగునీటి వనరుల రక్షణ, నీటి నాణ్యత పర్యవేక్షణ మరియు పరిసర ప్రాంతాల పారిశుద్ధ్య భద్రత.పట్టణ పరిధిలోని వ్యర్థాలు నదిలో కలవకుండా చూడటం, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణ మరియు క్షేత్రస్థాయి పనుల సమన్వయం.జిల్లా పరిధిలో నీటి కష్టాలను శాశ్వతంగా తొలగించడమే లక్ష్యంగా ఈ పునరుజ్జీవన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమములో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు,నీటిపారుదల శాఖ, ప్రజారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్, రాజమ్మ నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ...... పేదల సంక్షేమమే లక్ష్యంగా.. ప్రతి కుటుంబానికి అండగా.. ప్రతి అవ్వాతాతకు భరోసాగా.. కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ పెన్షన్ వారి జీవనానికి ఎంతో తోడ్పాటును అందిస్తోంది.గతంలో పెన్షన్ కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలకు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోంది.పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. వయస్సు పైబడిన అవ్వాతాతలకు, జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్న అక్కచెల్లెమ్మలకు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీక.ప్రతి నెలా నిర్ణీత సమయంలో పెన్షన్ అందించడం ద్వారా లబ్ధిదారులు తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడంతో పాటు మందులు, వైద్యం, కుటుంబ అవసరాలకు ఈ మొత్తాన్ని ఉపయోగించుకునే అవకాశం కలుగుతోంది."పేదవాడి ముఖంలో చిరునవ్వే ప్రభుత్వ విజయానికి కొలమానం" అనే ఆలోచనతో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది.అలాగే రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో శ్రీ నారా లోకేష్ నాయకత్వం, ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషి అభినందనీయం.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది.పేదల సంక్షేమం కోసం.. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం.. వృద్ధులకు, దివ్యాంగులకు అండగా.. ప్రతి కుటుంబానికి భరోసాగా.. కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అన్నారు.

## కుష్టు వ్యాధి నిర్ధారణ కోసం ఇంటింటి సర్వే- డి యల్ ఏ టి ఓ-డాక్టర్ జయలక్ష్మి

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 11 తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించడం లో భాగంగా జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు టి బి కార్యక్రమ అధికారి డాక్టర్ బి జయలక్ష్మి జిల్లాలోని వైద్య అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించడం కోసం వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది చేత ఇంటింటి సర్వే నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానిత కేసులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపి వైద్యుల చేత వ్యాధి నిర్ధారింపజేసి వెంటనే ఉచితంగా ఎం డి టి మందులను అందించడం జరుగుతుందని తద్వారా వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని అలాగే కుష్టు వ్యాధి వల్ల కలిగే అంగవైకల్యం ను కూడా నిర్మూలించవచ్చని తెలియజేశారు ,కావున జిల్లాలోని వైద్య సిబ్బంది 11వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు మీ మీ ప్రాంతాల్లో ప్రతి ఇంటిని సందర్శించి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి వైద్యం అందించేందుకు అనుకూలంగా వైద్య సిబ్బందికి వైద్య అధికారులుశిక్షణ ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో పారామెడికల్ అధికారి నాగన్న, ఆరోగ్య విద్య అధికారి గంగాధర్ ,డిపిఎమ్ఓ లు రామదాస్ ,తిప్పేస్వామి పాల్గొన్నారు ,



# గత ఐదేళ్లలో రోడ్లకు పడ్డ గుంతలు కూడా పూడ్చలేదు

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు

## కనగానపల్లి మండలంలో రూ.3.40కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

## 2పంచాయతీల ప్రజలకు, విద్యార్థులు, రైతులకు ఉపయోగకరం

## గుంతల రోడ్లకు మోక్షం కల్పిస్తున్నామన్న ఎమ్మెల్యే సునీత





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లకు పడ్డ గుంతలు కూడా పూడ్చలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు చేశారు. కనగానపల్లి మండల పరిధిలో ఆమె రూ.3.40కోట్లతో నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధర్మవరం - కళ్యాణదుర్గం రోడ్డు నుంచి వయా యలక్కుంట్ల మీదుగా భద్రాపురం గ్రామం వరకు 8కిలోమీటర్ల మేర ఈ రోడ్డు నిర్మించనున్నారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ రోడ్డు యలక్కుంట్ల, నెమలివరం, బద్దలాపురం గ్రామాల ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు రైతులకు మండల కేంద్రంలోని కార్యాలయాలకు అనేక పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఇక గుంతల వలన ఇబ్బంది పడే పరిస్థితి ఉండదన్నారు. గతంలో ఇక్కడ ఉన్న తారు రోడ్డు గుంతలు పడి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయలేదన్నారు. దీంతో రోడ్డు మరింత దెబ్బతినిందన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సునీత చొరవ తీసుకుని ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు తీసుకొచ్చారు. కనగానపల్లి మండలంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా రోడ్ల నిర్మాణాల విషయంలో కనగానపల్లికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# ఆత్మకూరులో అంగరంగ వైభవంగా జనసేనాని జన్మదిన వేడుకలు

## చదలవాడ హరీష్ కుమార్ నేతృత్వంలో రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, భారీ బైక్ ర్యాలీ

## యూత్ కమిటీ లోగో ఆవిష్కరణ లైవ్‌తో పండుగ వాతావరణాన్ని తలపించిన ఆత్మకూరు

ఆత్మకూరు (ఇదమ్ జగత్ - 02 సెప్టెంబర్ 2026):

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆత్మకూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ ముందుండి నడిపించిన ఈ వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా కనీవినీ ఎరుగని రీతిలో సాగాయి.

కార్యక్రమంలో భాగంగా మొదటగా ఆత్మకూరు హైవే సమీపంలోని ప్రసిద్ధ శ్రీ రాములవారి ఆలయంలో చదలవాడ హరీష్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ గారి ఆరోగ్యం సంపూర్ణంగా కుదుటపడి, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుండి హరీష్ కుమార్ ఆధ్వర్యంలో వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ ప్రారంభమైంది. దారిపొడవునా పార్టీ జెండాలు చేతబూని, డీజేల హోరుతో జనసైనికులు తమ ప్రియతమ నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు. ఈ ఊరేగింపు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్న అనంతరం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చదలవాడ హరీష్ కుమార్ మరియు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పవన్ కళ్యాణ్ గారి అనారోగ్యం దృష్ట్యా, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన "యూత్ కమిటీ లోగో ఆవిష్కరణ" ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆత్మకూరులోని 'రెడ్డి గారి విందు కాన్ఫరెన్స్ హాల్' నందు డిజిటల్ స్క్రీన్‌పై ఏర్పాటు చేసిన ఈ లైవ్ ప్రోగ్రామ్‌లో హరీష్ కుమార్‌తో పాటు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో చదలవాడ హరీష్ కుమార్ భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాల నడుమ ఆత్మకూరు చరిత్రలోనే నిలిచిపోయేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు ముత్తం శెట్టి కృష్ణ, అరవ ప్రవీణ్ కుమార్, భాను, ۱ాఖ నజీర్, కమల్, పసుపులేటి సాయిరాం, బుజ్జి, రాజు, ۱ా. ప్రసాద్, హాజరత్‌లతో పాటు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.






# ఆత్మకూరులో అంగరంగ వైభవంగా జనసేనాని జన్మదిన వేడుకలు

## చదలవాడ హరీష్ కుమార్ నేతృత్వంలో రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, భారీ బైక్ ర్యాలీ

## యూత్ కమిటీ లోగో ఆవిష్కరణ లైవ్‌తో పండుగ వాతావరణాన్ని తలపించిన ఆత్మకూరు

ఆత్మకూరు, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆత్మకూరు జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ కుమార్ ముందుండి నడిపించిన ఈ వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా కనీవినీ ఎరుగని రీతిలో సాగాయి.

కార్యక్రమంలో భాగంగా మొదటగా ఆత్మకూరు హైవే సమీపంలోని ప్రసిద్ధ శ్రీ రాములవారి ఆలయంలో చదలవాడ హరీష్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం సంపూర్ణంగా కుదుటపడి, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణం నుండి హరీష్ కుమార్ ఆధ్వర్యంలో వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ ప్రారంభమైంది. దారిపొడవునా పార్టీ జెండాలు చేతబూని, డీజేల హోరుతో జనసైనికులు తమ ప్రియతమ నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు.

ఈ ఊరేగింపు ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్న అనంతరం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చదలవాడ హరీష్ కుమార్ మరియు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పవన్ కళ్యాణ్ అనారోగ్యం దృష్ట్యా, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "యూత్ కమిటీ లోగో ఆవిష్కరణ" ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆత్మకూరులోని 'రెడ్డి విందు కాన్ఫరెన్స్ హాల్' నందు డిజిటల్ స్క్రీన్‌పై ఏర్పాటు చేసిన ఈ లైవ్ ప్రోగ్రామ్‌లో హరీష్ కుమార్‌తో పాటు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు.

అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో చదలవాడ హరీష్ కుమార్ భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాల నడుమ ఆత్మకూరు చరిత్రలోనే నిలిచిపోయేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు ముత్తం శెట్టి కృష్ణ, అరవ ప్రవీణ్ కుమార్, భాను, ۱ాఖ నజీర్, కమల్, పసుపులేటి సాయిరాం, బుజ్జి, రాజు, ۱ా. ప్రసాద్, హాజరత్‌లతో పాటు భారీ సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.

# 4వ రోడ్డు శాంతినగర్ సర్కిల్‌లో వినాయక మండపానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :అనంతపురం నగరంలోని నాలుగవ రోడ్డు శాంతినగర్ సర్కిల్ వద్ద వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయనున్న వినాయక మండపానికి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, వడ్డెర కుల సంఘాల నాయకులు, బోర్ వెల్ అషోసియేషన్ సభ్యులు, స్థానికులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా బోర్ వెల్ అసోసియేషన్ సభ్యులు, వడ్డెర సోదరులందరూ ఐకమత్యంతో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ వస్తుండటం ఎంతో ఆనందదాయకమని అన్నారు. భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలు ప్రజల్లో ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న వడ్డెర కుల సంఘాల నాయకులు, యువతను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బోర్ వెల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు దలవాయి వెంకటనారాయణ, అధ్యక్షుడు కదిరప్ప, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25% ఏపీకి వస్తున్నాయి

## ఇది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషి వలనే సాధ్యమవుతోంది

## ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

## 46వ డివిజన్ 5వ రోడ్డులో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం

## జగన్ ది పిచ్చి తుగ్లక్ వ్యవహారమంటూ దగ్గుపాటి విమర్శలు

## సమస్య చెప్పిన వెంటనే స్పందించే వ్యక్తి ఎమ్మెల్యేగా వచ్చారన్న స్థానికులు



అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 02 :

ఐదేళ్ల పిచ్చి తుగ్లక్ పాలనలో 10 లక్షల కోట్లు అప్పులు పెట్టిపోతే.. కేవలం ఏడాదిలోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన 46వ డివిజన్ ఐదవ రోడ్డులో పర్యటించారు. ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్తూ రెండేళ్లలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రజలు తమ సమస్యలను చాలావరకు పరిష్కరించాలని ఎమ్మెల్యేతో అన్నారు. అలాగే కొన్ని సమస్యలను కూడా ఆయన దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా.. వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య చెప్పిన వెంటనే పరిష్కరించే నాయకుడు ఎమ్మెల్యేగా వచ్చారని ఈ సందర్భంగా స్థానిక స్థానికులు అన్నారు. ఏ సమస్య ఉన్నా.. వెంటనే ఫోన్ ద్వారా చెప్పిన సరే ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నారన్నారు. మొదటి ఐదు సంతకాల్లోనే మెగా డీఎస్సీలో 16347 పోస్టులను భర్తీ చేశారన్నారు. పింఛన్లు పెంచడం, అన్నాక్యాంటీన్లు తిరిగి ప్రారంభించడంతోపాటు తల్లికి వందనం ఇంట్లో ఎంతమందికి పిల్లలు ఉన్నా అందరికీ అందిస్తున్నారన్నారు. ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, మత్స్యకార సేవ, చేనేతలకు ఉచిత విద్యుత్, నేతన్న సేవ వంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దేశ విదేశాల్లో తిరుగుతూ, అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి 25 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25% ఏపీకే వస్తున్నాయంటే అది వారి కృషి వలనేనన్నారు. అనంతపురం జిల్లాలో కూడా ఈ రెండేళ్లలో లక్ష కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. హంద్రీనీవా కాలువను 1800 క్యూసెక్కుల నుంచి 3800క్యూసెక్కులకు పెంచేలా.. 3500 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 1296 కోట్ల రూపాయలతో




అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామన్నారు. 200 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌళిక వసతులు కల్పించామన్నారు. 160 కోట్ల రూపాయలతో త్వరలోనే కొత్త పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ రెండేళ్లలో 7.50 కోట్ల రూపాయల మేర సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్, యూనిట్ ఇంచార్జ్ పిఎల్ఎన్ మూర్తి, డివిజన్ అధ్యక్షుడు కుమార్, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మాజీ కార్పొరేటర్ సరళ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, డైరెక్టర్లు రంగాచారి, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, బెస్త పవన్, పరమేశ్వర్, టిడిపి నాయకులు తోండపునాటి రమేష్, చేపల హరి, మారుతి కుమార్ గౌడ్, ఓంకార్ రెడ్డి, పొట్లూరి కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, ఇస్మాయిల్, నాయుడమ్మ, మణిరవి, సున్నం శ్రీనివాసులు, మోహన్ కుమార్, బాలాంజనేయులు, దాడి రమేష్, సికిందర్, డాక్టర్ హరి, వడ్డేభవాని, శ్రీనివాస్ గౌడ్, గీతాంజలి, శోభ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



# చెన్నేకొత్తపల్లి మండలంలో రీసర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

చెన్నేకొత్తపల్లి, కదిలించే వార్త,సెప్టెంబర్,02: శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ బుధవారం చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామంలో ఫేజ్--ఎ రీసర్వేలో భాగంగా జరుగుతున్న గ్రౌండ్ ట్రూతింగ్, వ-ఖ్జ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నంబర్ 156/3 వద్ద గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్, రైతులతో నేరుగా మాట్లాడారు. సర్వేకు ముందుగా సమాచారం ఇస్తున్నదీ లేనిదీ, వ-ఖ్జ రైతుల సమక్షంలోనే సక్రమంగా నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ విస్తీర్ణ వివరాలను పరిశీలించి, రీసర్వేకు ముందు-తర్వాత 16.40 ఎకరాల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ ఋా= ప్రక్రియను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో న్యామద్దల గ్రామ వెక్టరైజేషన్ పనులను పరిశీలించిన ఆయన, ఫేజ్--×× మేడాపురం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా సెప్టెంబర్ 17లోగా జీశీఱత్ స్రావీంను తగ్గించాలని సూచించారు. అలాగే ఫేజ్--×ఎ కనుముక్కల గ్రామంలో జీశీఱత్ స్రావీంను 2% మేర తగ్గించేందుకుసమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే పనులన్నీ నిర్ణీత గడువులోగా, నాణ్యతతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710